


మంగళవారం 29 జులై 2014 విజయవాడ 8 పేజీలు

# ఉన్నత ప్రమాణాలతో 'బెలారూస్'లో వైద్య విద్య

## యూనివర్శిటీ వైస్ డీన్ అలీనా బెలియకోవా




విజయవాడ (వి.వి.) : అత్యున్నత విద్యా ప్రమాణాలతో యూరప్ లోని బెలారూస్ విశ్వ విద్యాలయంలో వైద్య విద్యను మధ్య తరగతి విద్యార్థులకు, అందుబాటు ఫీజులతో అందిస్తున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ డీన్ అలీనా బెలియకోవా తెలిపారు. స్థానిక హోటల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 1934లో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు మీడియంలో వైద్యవిద్య బోధన చేస్తూ మధ్యతరగతి విధ్యార్థులను డాక్టర్‌లుగా తీర్చిదిద్దుతోందన్నారు. ప్రభుత్వం నుండి పూర్తి స్థాయిలో ఆర్థిక సహాయం, సకల సదుపాయాలు లభించడం వలన ఆధునిక వైద్య పరికరాలు, లేబరేటరీలు, హాస్పటల్ కలిగి నిపుణులైన వైద్యులను అందిస్తోందని తెలిపారు. బెలారస్ యూరప్ దేశం కావడంవలన యూరోపియన్ డిగ్రీ , యూరోపియన్ స్టాండర్డ్సులో విద్యాబోధన కలిగి ఉండి ఇక్కడ చదివే విద్యార్థులకు యూరప్‌లోనే ఉద్యోగ అవకాశాలు, పైచదువులు చదివే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. భద్రత, వసతి సౌకర్యాల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. సెమిస్టర్‌కు రూ.1.20 లక్షలు చొప్పున సంవత్సరంలో రెండు సెమిస్టర్లకు చెల్లించాలన్నారు. మెడికో అబ్రాడ్ సంస్థ నిర్వాహకులు ఎస్.వరుణ్ మాట్లాడుతూ హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే తమ సంస్థ చైనా, బెలారుస్, రొమేనియాలలో అనేక విశ్వవిద్యాలయాలకు ప్రతినిధిగా ఉంటూ గడచిన 12 సంవత్సరాల్లో 2 వేలమందికి పైగా విద్యార్థులు వైద్య విద్య చదవడానికి విదేశాలకు పంపిందన్నారు. బెలారూస్‌లో డిగ్రీ పూర్తి చేసిన మెడికోలో 2009 తరువాత నుండి ఇండియాకు తిరిగివచ్చి, యం.సి.ఐ స్క్రినింగ్ టెస్ట్ పూర్తి చేసుకొని ఇక్కడి ప్రభుత్వ, కార్పొరేట్ ఆసుపత్రులలో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. యం.ఐ.సి స్క్రీనింగ్ పరీక్ష, యు.ఎస్.యం.ఎల్.ఇ కోసం తయారుకావడానికి విద్యార్థులకు మెటీరియల్ అందిస్తున్నామన్నారు."గైడ్ లైన్స్ ఫర్ సెల్ఫ్ స్టడీ" అనే ఇ-క్లాస్, ఇ-బుక్ వంటి హ్యాండ్ బుక్స్ తమ విద్యార్థులకు అందించి మెడికో అబ్రాడ్ సంస్థ తమ విశిష్టతను చాటుకుంటోందన్నారు. ఆ వైద్య విద్యను అభ్యసించడానికి ఇంటర్‌మీడియట్ బై.పి.సి విభాగంలో (బోటనీ,జువాలజి,కెమిస్ట్రి) 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఇతర వివరాకు 99591 14545, 93910 15407 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.